## దౌలాపూర్ లో రెండు గుళ్ళలో చోరీ ఆభరణాలు హుండీ ఎత్తుకెళ్లిన దొంగలు

- క్లూ టీమ్ సహాయంతో గుళ్లను పరిశీలించిన యస్ ఐ కృష్ణా రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామంలోని పెద్దమ్మ తల్లి దుర్గమ్మ గుళ్ళలో తాళాలు పగలగొట్టి ముక్కుపుడక, పుస్తెలు హుండీని ఎత్తుకెళ్లిన దొంగలు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సీసీటీవీలో ఇద్దరు బైక్ పైన వచ్చి దొంగతనం చేసినట్టుగా గుర్తింపు అదేవిధంగా క్లూస్ టీం పరిశీలించి వేలిముద్రలు సేకరించింది. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని పోలీసులు తెలిపారు.పోలీసు సిబ్బంది తోపాటుగా స్థానికులు గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి కేశమైన మహేందర్ యాదవ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.




## నేడు విద్యార్థినిలకు ఉచిత సైకిళ్ల పంపిణీ

ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు నేడు (బుధవారం) ఉచిత సైకిళ్ల పంపిణీ చేయనున్నట్లు ఆంగ్ల ప్రభుత్వ ఉపాధ్యాయుడు నీలం శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేట పట్టణంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని 44మంది విద్యార్థినిలకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రోటరీ క్లబ్ మొయినాబాద్, సికింద్రాబాద్ లేడిస్ సర్కిల్ 17, టిబ్రివాలా ఎలక్ట్రానిక్స్ స్వంచ్ఛంద సంస్థల సహాకారంతో పాఠశాలలో చదువుతున్న 44మంది విద్యార్థినిలందరికీ ఉచితంగా



సైకిళ్ల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

## ఉజ్జయిని టెంపుల్ లో కార్తీక మాస పూజలు

**సికింద్రాబాద్, నవంబర్ 11 (సిద్దిపేట పవర్) :**

పవిత్ర కార్తీక మాసం ను పురస్కరించుకొని మంగళవారం సికింద్రాబాద్ శ్రీఉజ్జయిని మహాకాళి ఆలయంలో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. ఈసందర్బంగా ఆలయాన్ని శ్రీశ్రీశ్రీ డా. బాలశివయోగేంద్ర మహారాజ్ సందర్శించారు. ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం స్వామిజీ భక్తులను ఉద్దేశించి, ఆధ్యాత్మిక అనుగ్రహభాషణం చేశారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఒడిదొడుగుల జీవితానికి చెక్.. ధైర్యంగా ముందుకు..

- నలుగురికి సాయం చేస్తూ....అందరికీ ఆదర్శంగా..
- తన సగ జీతం సేవా పనులకే ఖర్చుచేస్తున్న స్కై పావని

**సికింద్రాబాద్, నవంబర్ 11 ( సిద్దిపేట పవర్ ) :**

బాల్యంలో ఆనందంగా కొనసాగిన జీవితం... ఆనందాన్నీ కఠిన మైన కాలం పరీక్షిస్తుంది, మనిషిలో ఉన్న కసి, పట్టుదలను బయటకు తెచ్చేలా చేస్తుంది, బయపడి ఆగిపోతే జీవితం అక్కడితో ఆగిపోతుంది.. సర్దుకుపోయేలా చేస్తుంది.. సాధించాలి అనే పట్టుదలతో కాలానికి ఎదురెళ్ళి పోరాడితే విజయమే.. విజయానికి చిహ్నమే కుమారి ఓ. పావని.








చిన్నప్పుడు విద్యను అభ్యసించే సమయంలోనే కుటుంబాన్ని వదిలేసిన తండ్రి, క్లిష్ట పరిస్థితులు ఉన్న సమయంలో తల్లి ఉద్యోగానికి దూరం అవ్వడం, కుటుంబ పరిస్థితితులు ఒక్కసారిగా అన్ని తారుమారు, ఆర్థిక పరిస్థితులు చిన్నాభిన్నం అయ్యాయి, చదువు సాగుతుందో లేదో తెలియని పరిస్థితి, ఒక్కపూట ఆకలి తీరితే రెండుపూటలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు, బ్రెడ్ తో ఆకలి తీర్చుకున్న సందర్భాలు ఎన్నో, ఆలయంలో ఐదు రూపాయలకు పులిహోర కొనుకొని ఆకలి తీర్చుకున్న సందర్భాలు, అలాంటి స్థితులలో ఆత్మస్థయిర్యంతో విద్యను అభ్యసిస్తూ సాగుతున్న ప్రయాణం, డాక్టర్ కావాలి అనే చిన్నప్పటి కల కలలానే మిగిలి పోయింది, ఎంసెట్ లో మంచి ఫలితాలను సాధించి మెడికల్ సీటు సంపాదించింది, కానీ అడ్మిషన్, ఇతర రుసుములు చెల్లించే పరిస్థితి లేక డాక్టర్ చదువుకు దూరం అయింది.తన కల చెదిరింది అని ఆగిపోలేదు. మొక్కవోని పట్టుదలతో చదువులో రాణిస్తూ ఎం ఫార్మసీ పూర్తీ చేసింది, కష్టంలో కూడా చెదరని ఆత్మ విశ్వాసంతోనే చదువుతూనే ట్యూషన్స్ చెప్తూ, చదువు పూర్తి అయ్యాక ప్రస్తుతం సిటీలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంది. తన జాబ్ ద్వారా సంపాదించే సంపాదనలో సగం సమాజ సేవలో తనవంతుగా సహాయం చేస్తూ వస్తుంది, సమాజంలో ఆకలితో ఎవ్వరు ఉండొద్దు అనే ఆలోచన మనస్సులో మెదలడంతో స్కై ఫౌండేషన్ లో వైస్ ప్రెసిడెంట్ గా చేరి తన వంతుగా నిరంతరం సేవలు కొనసాగిస్తూ వస్తుంది. గత కొన్ని ఏండ్లుగా ప్రతి వారం పుట్ పాత్ అనాధలకు పుడ్డు , దుస్తులు,ఫస్ట్ ఎయిడ్ మందులు, స్నాక్స్, దుప్పట్లు..ఇలా ఏదో ఒకటి సేవా కార్యక్రమాలను నిర్విరామంగా సాగిస్తున్నారు. కోవిడ్ పాండమిక్ సమయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆధార్ కార్డు లేకుండానే ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి, వారిని ఒప్పించి, అనాధలకు, నిరాశ్రయులకు కోవిడ్ వ్యాక్సిన్ వేయించారు.

**" ఆకలితో ఎవరు పస్తులు ఉండకూడదనే ఈ సంకల్పం"**

**–ఓ.పావని, వైస్ ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్**

ఆకలితో ఎవ్వరు పస్తులు ఉండొద్దు అనే ఆలోచనతో నేను స్కై ఫౌండేషన్ లో వైస్ ప్రెసిడెంట్ గా చేరి నా వంతుగా నేను సహాయకార్యక్రమాలు చేస్తున్నాను. మొట్టమొదటగా అన్నదాన కార్యక్రమం మా ఇంట్లో నుంచే ప్రారంభం చేశాను, ఆకలి తీర్చేటప్పుడు వాళ్ళ కళ్ళలో వచ్చిన ఆనంద బాష్పాలు, వాళ్ళ మాటలు నన్ను మరింత దృఢ సంకల్పానికి నాంది పలికేలా చేసాయి, ప్రారంభం నుంచి నేటి వరకు నిరంతరం సేవలు కొనసాగిస్తూనే ఉన్నాను. ఆడపిల్లలు ఎవ్వరూ కూడా ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ఆత్మస్థయిర్యం విడిచిపెట్టవద్దు. కష్టాలు రావొచ్చు, కానీ పోరాడితే ఎలాంటి కష్టమైన ఓడిపోవలసిందే. మనం బతకడం అనేది గొప్ప కాదు..ఇతరులను కూడ బతికించడం గొప్ప ..అనే పెద్దల మాటను నేను పూర్తిగా సమర్థిస్తాను..ఆచరిస్తాను..



## కొండపోచమ్మ అమ్మవారి 24 వ వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు కుంకుమర్చన కార్యక్రమం



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**

జగదేవపూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామంలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి 24వ వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు కుంకుమర్చన కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గర్నేపల్లి రజిత రమేష్ ఈవో రవికుమార్ సీనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి కొండపోచమ్మ అమ్మవారి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తర దిశలో ఉన్నా శితలా దేవి శ్రీ కొండపోచమ్మ అమ్మవారి మహిమ కృపాలు ఆరాధ్యదైవం నిత్య పూజలు అందుకోనుచు భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లి అమ్మవారు పాతః కాలపు పూజ హవనము మూలమంత్ర హోమము స్థాపిత దేవత పూజా సామూహిక కుంకుమర్చన మంగళహారతి తీర్థప్రసాదాలు భక్తులకు అందేవిధంగా కృప కటాక్షం భక్తులకు ఉండాలని అమ్మవారు భక్తుల కోరికలు ఎల్లవేళలా తీర్చే కల్పవల్లి అమ్మవారి కృపా కు భక్తులు వచ్చి ప్రపుతులు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ అసిస్టెంట్ పుల్లం కనకయ్య అర్చకులు ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సిద్దిపేట జిల్లాకు అందే శ్రీ సిద్దిపేట జిల్లాగా పేరు మార్చాలి

- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన బీసీవై పార్టీ రాష్ట్ర నాయకుడు గాదగోని చక్రధర్ గౌడ్

**సిద్దిపేట పవర్:**

సిద్దిపేట జిల్లా పేరును అందే శ్రీ సిద్దిపేట జిల్లాగా పేరు మార్చాలి సీఎం రేవంత్ రెడ్డిని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకుడు గాదగోని చక్రధర్ గౌడ్ కోరాడు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ... అందే శ్రీని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అందే శ్రీ కీలకం పాత్ర పోషించాడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర గీతం రచించిన అందే శ్రీ కి సముచిత గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర




ప్రభుత్వం పై ఉందని చక్రధర్ గౌడ్ అభిప్రాయపడ్డారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ పరిశీలించిన విజయ్ కుమార్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ సారలిని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ పరిశీలించాం అన్నారు. పోలింగ్ పర్సన్టేజ్ పెరిగితే నవీన్ యాదవ్ కు మెజారిటీ ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం ఉంది అని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ పైన ఎన్ని అసత్య ఆరోపణలు చేసినాకూడా జూబ్లీహిల్స్ ఒరేటర్లు మాత్రం అవేమి పట్టించుకోకుండా నవీన్ యాదవ్ కే మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సమీర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి భాను చందు, నాయకులు చింటు తదితరులు పాల్గొన్నారు.



## కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న గజ్వేల్ ఏసీపీ నర్సింలు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం తీగుల్ నర్సాపూర్ సమీపంలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ని దర్శించుకున్న గజ్వేల్ ఏసీపీ నర్సిములు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీ కొండపోచమ్మ అమ్మవారి కృప కటాక్షలు సుఖ సంతోషాలతో ప్రజలందరికి ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా భక్తులకు అసౌకర్యలు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అయన తోపాటుగా స్థానిక యస్ ఐ జే. కృష్ణా రెడ్డి పోలీస్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



